## 25లోగా ఓటరు స్లిప్పుల పంపిణీ

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్



మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ, నవంబర్ 16 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 25లోగా ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లో విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 30న ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ నెల 11న ప్రకటించిన తుది ఓటరు జాబితా ప్రకారం హనుమకొండ జిల్లాలోని పరకాల, వరంగల్ పశ్చిమ నియోజక వర్గాల పరిధిలో 5,08,218 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో దివ్యాంగులు, వృద్ధులు మొత్తం 16838 మందికి పోలింగ్ స్టేషన్ వద్ద నోడల్ అధికారి, వలంటీర్లు, వీల్ చైర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 119 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ చేస్తామన్నారు. ఇంటి వద్ద ఓటు వేసే వారి కోసం పశ్చిమలో 11, పరకాలలో 6 టీంలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో రూ.71,14,361 సీజ్ చేసి, రిలీజ్ చేశామన్నారు. అలాగే రూ.3కోట్ల విలువ చేసే మద్యం సీజ్ చేశామని తెలిపారు. కాగా, జిల్లా బాలల పరిరక్షణ విభాగంలో ప్రొటెక్షన్ ఆఫీసర్‌గా పనిచేసే సౌరం ప్రవీణ్ కుమార్ రాసిన 'ప్రజాస్వామ్య మనుగడకు ఓటు ఆయుధం' అనే పాట సీడీని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ పాటకు వరణ్‌రాజ్ దర్శకత్వం వహించగా, కాజీపేట ట్రాఫిక్ ఎస్సై రావెల్ల రామారావు స్వరకల్పన చేశారు. ఈ మేరకు వారిని సన్మానించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డీసీవో నాగేశ్వర్‌రావు, ఎక్సైజ్ ఆఫీసర్ చంద్రశేఖర్, నోడల్ అధికారి హరి ప్రసాద్, లక్ష్మణ్ కుమార్, భూపాల్, మధురిమ, సంతోష్ కుమార్, నగేశ్, చైతన్య పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచార మహిళా కమిటీతో పులి రజినీకాంత్

## 'వినయ్‌భాస్కర్ గెలుపునకు కృషి చేస్తాం'

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 16 : వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ గెలుపునకు శక్తి వంచనలేకుండా కృషి చేస్తామని పార్టీ సీనియర్ నాయకుడు పులి రజినీకాంత్ అన్నారు. గురువారం 10వ డివిజన్ ఎన్నికల ప్రచార మహిళా కమిటీని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్‌చార్జి, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, డివిజన్ ఇన్‌చార్జి కోన శ్రీకర్, సీనియర్ నాయకుడు నార్లగిరి రమేశ్, మాజీ డిప్యూటీ మేయర్ ఖాజా సిరాజుద్దీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా కమిటీ సభ్యులను అభినందించారు. ఎన్నికల్లో మహిళలు ముఖ్యపాత్ర పోషించాలన్నారు. వినయ్‌భాస్కర్ గెలుపు కోసం ప్రచారం చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో మహిళా కమిటీ సభ్యులు అనిశెట్టి స్రవంతి, పీ రాణి, జే రాజేశ్వరి, పీ రాజేశ్వరి, వీ సరిత, హరిణి, ఉషారాణి, సంధ్యారాణి, నీహా, అజ్మా, సబా, హసీనా, అఖిల పాల్గొన్నారు.


పోతన నగర్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి

## 'దాస్యం వినయ్‌భాస్కర్‌ను గెలిపించాలి'

వరంగల్, నవంబర్ 16 : వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి దాస్యం వినయభాస్కర్‌ను గెలిపించాలని బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గురువారం 11వ డివిజన్‌లోని పోతన నగర్‌లో కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ కేసీఆర్ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కేసీఆర్‌కు మరోసారి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మాల కుమ్మరి పరశురాములు, సుంకరి రఘురాజ్, గుల్ల రాంబాబు, కట్కూరి నాగరాజ్, మెడకట్ల సుకుమార్, పోనగంటి నిరంజన్, సతీశ్, అనంద్, ఇంతియాజ్, గడ్డం రమేశ్, పాషా, పెద్దోజు సతీశ్, సర్దార్, దీపు, ఆయేషా, ఫాతిమా, రేకులపల్లి దేవీ, నదియా మౌనిక, పోడిశెట్టి వాసు, నక్క వివేక్ పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసే పార్టీని ఆదరించండి

- చీఫ్ విప్ వినయ్‌భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దాం
- మీడియా సమావేశంలో ఎన్‌ఆర్‌ఐ సెల్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కుర్మాచలం
- 'దాస్యం'కు ఎన్‌ఆర్‌ఐల సంపూర్ణ మద్దతు



సమావేశంలో మాట్లాడుతున్న అనిల్ కుర్మాచలం

హనుమకొండ, నవంబర్ 16 : ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పాటుపడే పార్టీని ఆదరించాలని ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ఎన్‌ఆర్‌ఐ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కుర్మాచలం అన్నారు. గురువారం బాలసముద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఎన్నారైల సంఘం ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ కుర్మాచలం మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీకి, పశ్చిమ నియోజక వర్గ అభ్యర్థికి తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలించిందన్నారు. పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ ఉద్యమ సమయంలో తమలో స్ఫూర్తి నింపారన్నారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి తెలంగాణ సత్తా చాటారన్నారు. ఈ సారి కూడా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ తొమ్మిదిన్నర ఏళ్ల కాలంలో పశ్చిమ నియోజకవర్గంలో సుమారు రూ.5వేల కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశారన్నారు. నియోజకవర్గంలో అన్ని రంగాలకు చెందిన వారు ఉన్నారని, అభివృద్ధి కావాలంటే బీఆర్‌ఎస్ పార్టీకే ఓటు వేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వ పాలనలో వరంగల్ మహానగరం ఒక ఐటీ హబ్‌గా,ఎడ్యుకేషనల్ హబ్‌గా, కల్చరల్ హబ్ అభివృద్ధి చెందిందన్నారు. వినయ్ భాస్కర్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ అండగా నిలుస్తున్నారన్నారు. ఆయనకు రాష్ట్రవ్యాప్తంగా అభిమానులు ఉన్నారన్నారు. ప్రజలంతా భారీ మెజారిటీతో ఆయనను గెలిపించాలని కోరారు. అన్ని రంగాలను విస్మరించిన ప్రతిపక్షాలకు ఓటు వేస్తే 50 ఏళ్లు అభివృద్ధి వెనకకు పోతుందన్నారు. విజన్ లేని నాయకులు ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి, బీఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించి హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్‌ను చూడాలన్నారు. ఎన్‌ఆర్‌ఐ బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి కడుదుల రత్నాకర్, ఎన్‌ఆర్‌ఐ సెల్ యూఎస్‌ఏ నాయకురాలు బిందులత మాట్లాడుతూ ఆడపడుచులకు అండగా ఉంటున్న బీఆర్‌ఎస్ పార్టీ నాయకులను భారీ మెజార్టీలో గెలిపించాలని కోరారు. దేశంలోనే అత్యాధునిక హంగులతో వరంగల్‌లో దవఖానలను నిర్మించడం గొప్ప విషయమన్నారు. దేశంలోనే గొప్ప పథకాలను ప్రవేశపెట్టి, అమలుచేస్తున్న కేసీఆర్‌ను మరోసారి గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఐ నాయకులు కోరబోయిన విజయ్, నవీన్ రెడ్డి, గొట్టిముక్కల సతీశ్‌రెడ్డి, శానబోయిన రాజ్‌కుమార్, ప్రవీణ్ పంతులు, ఆకుల వినయ్ పాల్గొన్నారు.

## దాస్యం గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలి

### కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్


మాట్లాడుతున్న కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్

న్యూశాయంపేట, నవంబర్ 16 : వరంగల్ పశ్చిమ బీఆర్‌ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ గెలుపు కోసం బూత్ కమిటీ సభ్యులు సైనికుల్లా పని చేయాలని కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం గ్రేటర్ 31వ డివిజన్ న్యూశాయంపేటలో కార్పొరేటర్ మామిండ్ల రాజు ఆధ్వర్యంలో బూత్ కమిటీ, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుందర్‌రాజ్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, దాస్యం వినయ్‌భాస్కర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి జోరిక రమేశ్, మాజీ కార్పొరేటర్ మాడిశెట్టి శివశంకర్, డివిజన్ అధ్యక్షుడు ఆలకుంట్ల వెంకన్న, మాజీ అధ్యక్షుడు వేల్పుల వేణుగోపాల్, సీనియర్ నాయకులు గుండు సదానందం తదితరులు పాల్గొన్నారు.

## 'దాస్యం'కు మాదిగ ఐక్య వేదిక మద్దతు అభినందనీయం

### జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్‌భాస్కర్

కాజీపేట, నవంబర్ 16 : రాబోయే ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ గెలుపు కోసం పట్టణ మాదిక ఐక్యవేదిక సంపూర్ణ మద్దతు తెలుపడం అభినందనీయమని భారత జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్ అన్నారు. పట్టణ పరిధిలోని మాదిగ ఐక్య వేదిక సభ్యులు గురువారం స్థానిక బీఆర్‌ఎస్ పార్టీ కార్యాయంలో దాస్యం వినయ్‌భాస్కర్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఏకగ్రీవ తీర్మానం చేసి పత్రాన్ని విజయ్‌భాస్కర్‌కు అందజేశారు. అలాగే, చీఫ్ విప్ వినయ్‌భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని మూకుమ్మడిగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా దాస్యం విజయ్ భాస్కర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, చీఫ్ విప్ చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలు బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయన్నారు. వినయ్‌భాస్కర్‌కు నియోజకవర్గంలోని ప్రజల మద్దతు రోజురోజుకూ పెరుగుతోందన్నారు. కార్యక్రమంలో బరిగల వినయ్, జేరిపోతుల వెంకటేశ్వర్లు, కొండేటి సునంద్, మంద శ్రీనివాస్, మాచర్ల ప్రభాకర్, శ్రీకాంత్, విజయ్, ఇంద రఘు, పిట్టల కల్యాణ్, దయాకర్, కాంపెల్లి లక్ష్మణ్, నద్దునూరి చిన్న, రాజేందర్ పాల్గొన్నారు.


వినయ్‌భాస్కర్‌కు మద్దతు ప్రకటిస్తూ ప్రతిజ్ఞ చేస్తున్న మాదిగ ఐక్య వేదిక సభ్యులు

## నేడు విద్యార్థులకు జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలు

హనుమకొండ సిటీ, నవంబర్ 16 : జాతీయ ప్రకృతి వైద్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం లష్కర్‌బజార్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలను నిర్వహించనున్నట్లు డీఈవో అబ్దుల్ హై ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన 28 మంది విద్యార్థులు ఈ పోటీలకు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. 'మానవ జీవనవిధానంలో ప్రకృతి పాత్ర' అంశంపై తెలుగులో ఉపన్యాసం ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. అనంతరం కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ రామేశ్వరంతో అవగాహన సదస్సు ఉంటుందని పేర్కొన్నారు. మొదటి బహుమతి రూ.3వేలు, ద్వితీయ రూ.2వేలు, తృతీయ బహుమతిగా రూ.వెయ్యి అందించనున్నట్లు తెలిపారు. మొదటి విజేతను ఈ నెల 18న జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 9849834110, 9440146460 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.



సోమిడిలో ఓటు హక్కు వినియోగంపై ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది

## విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

కాజీపేట, నవంబర్ 16 : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా వినియోగించుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు సూచించారు. పట్టణంలోని 62 వ డివిజన్‌లోని సోమిడి యూహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. సోమిడి, గాంధీ చౌరస్తాలో మానవహారం నిర్వహించి సామూహికంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ యాకూబ్ పాషా, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ ఉమాశ్రీ, డాక్టర్ హిమబిందు, యూహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మధులత, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, సీహెచ్‌వో మాధవరెడ్డి, సీవో, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.